TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 361 | గురువారం 7-08-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## ఈ నెలాఖరులో చైనాకు ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** దాదాపు ఏడేళ్ల తర్వాత ప్రధాని మోదీ ఈ నెలాఖరులో చైనాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. సంబంధిత వర్గాలు తెలియజేసిన వివరాల ప్రకారం.. మోదీ రెండు దేశాల పర్యటనలో భాగంగా మొదట ఆగస్టు 29న జపాన్ వెళ్తారు. అక్కడ ఇరుదేశాల వార్షిక సదస్సులో జపాన్ ప్రధానితో సమావేశం అవుతారు. అనంతరం చైనాలో పర్యటిస్తారు. తియాంజిన్ వేదికగా ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 1 వరకు జరగనున్న షాంఘై సహకార సంఘం(ఎసీసీవో) వార్షిక సదస్సులో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉంది. గతేడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చివరిసారిగా జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయ్యారు. తూర్పు లద్దాఖ్‌లోని గాల్వాన్‌లో సరిహద్దు ఘర్షణల తర్వాత ప్రధాని మోదీ చైనాలో చేయబోయే తొలి పర్యటనగా ఇది నిలవనుంది. కాగా, రానున్న ఎస్‌సీవో సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## ధరాలీలో 28మంది కేరళ పర్యాటకులు గల్లంతు



**ఉత్తరకాశీ, ఆగస్టు 6:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో మంగళవారం కురిసిన కుంభవృష్టి, ఆకస్మిక వరదల్లో కేరళకు చెందిన 28మంది పర్యాటకులు గల్లంతయ్యారు. వారు మంగళవారం ఉదయం 8.30గంటలకు ధరాలీ నుంచి గంగోత్రికి బయల్దేరినట్లు చెప్పారని, ఆ మార్గంలోనే కొండచరియలు విరిగిపడ్డాయని, ఆ తర్వాత ఈ పర్యాటకుల నుంచి ఎలాంటి సమాచారం లేదని గల్లంతైనవారిలో ఒకరి బంధువు మీడియాతో చెప్పారు. మరోవైపు, ధరాలీలో వరదలో, బురదలో చిక్కుకుపోయినవారిని కాపాడటానికి సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 190మందిని కాపాడినట్లు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ వెల్లడించారు. ఒకరి మృతదేహాన్ని వెలికితీసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, గంగోత్రిలో చిక్కుక్కు యాత్రికులను నెలాంగ్ లోయ మార్గం నుంచి పంపించేందు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ధామీ వెల్లడించారు. తర్వలోనే యాత్రికులందరినీ స్వస్థలాలకు పంపిస్తామన్నారు.

## ఈడీకి 30 వేల జరిమానా

### కౌంటర్ దాఖలు చేయలేదని మద్రాస్ హైకోర్టు ఆగ్రహం



**చెన్నై, ఆగస్టు 6:** తమిళ సినీ నిర్మాత ఆకాశ్ భాస్కరన్, పారిశ్రామికవేత్త విక్రమ్ రవీంద్రన్ గృహాలు, కార్యాలయాల్లో తనిఖీలకు సంబంధించిన కేసులో రెండు సార్లు అవకాశం ఇచ్చినా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని ఈడీ అధికారులకు మద్రాస్ హైకోర్టు రూ.30 వేల జరిమానా విధించింది. టాస్మాక్ మద్యం కుంభకోణంతో సంబంధం ఉందన్న కారణంగా ఆ ఇద్దరి ఇళ్లలో ఈడీ అధికారులు గతంలో సోదాలు చేపట్టారు. రవీంద్రన్ ఇంటికి, ఆఫీసుకు సీలు వేశారు. దీన్ని సవాల్ చేస్తూ ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గత నెల 20వ తేదీన విచారణ జరిపిన హైకోర్టు.. ఆ ఇద్దరి గృహాలు, కార్యాలయాల్లో తనిఖీలు జరిపేందుకు ఈడీకి ఎలాంటి అధికారమూ లేదని పేర్కొంది. ఈడీ అధికారులు హైకోర్టుకు సమర్పించిన వాటిలో వారిద్దరికీ వ్యతిరేకంగా ఒక్క ఆధారం కూడా లేదని పేర్కొంది. తనిఖీల సమయంలో స్వాధీనం చేసుకున్న కంప్యూటర్ హార్డ్‌డిస్క్, ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌లను తిరిగి వారికి అప్పగించి, కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రెండు సార్లు అవకాశం ఇచ్చినా బుధవారం జరిగిన విచారణ సమయానికి కూడా ఈడీ అధికారులు కౌంటర్ దాఖలు చేయలేదు.



- బీసీల రిజర్వేషన్లకు ఆమోదం తెలపకపోతే ప్రధాని మోదీని గద్దె దింపుతాం
- కేంద్రం మెడలు వంచైనా రిజర్వేషన్లు సాధిస్తాం
- మోదీకి చిత్తశుద్ధి ఉంటే బిల్లును ఆమోదింపజేయాలి
- రాహుల్ ఆశయాలకు అడ్డు తగిలిన వారి అడ్రస్ గల్లంతే
- ఇక ఢిల్లీకి రాం.. గల్లీలోనే బీజేపీ నేతలను పట్టుకుంటాం
- కిషన్‌రెడ్డి, సంజయ్, రాంచందర్‌లకు బీసీలు అక్కర్లేదా?
- బీసీల రిజర్వేషన్లకు అడ్డుపడేది బీజేపీ నేతలు, కేసీఆరే
- తెలంగాణతో బీఆర్‌ఎస్ పేగుబంధం తెంచుకుందా?
- కులగణన చేసే అదృష్టం సీఎంగా నాకే దక్కింది
- ఢిల్లీలో పోరుబాట ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# తడాఖా చూపిస్తాం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలుపకుంటే ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దింపుతామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లు సాధించి తీరతామని స్పష్టం చేశారు. "మోదీజీ బీసీ రిజర్వేషన్లు ఆమోదించండి. లేదంటే మిమ్మల్ని గద్దె దింపుతాం. గోధ్రా అల్లర్ల సమయంలో రాజీనామా చేయమని అప్పటి ప్రధాని వాజపేయి అడిగినా మోదీ రాజీనామా చేయలేదు. ఇప్పుడు 75 ఏళ్లు నిండినందున పదవి నుంచి వైదొలగాలని ఆరెస్సెస్ చీఫ్ కోరుతున్నా మోదీ పట్టించుకోవడం లేదు. ఇక మోదీ లేకపోతే బీజేపీకి 150 సీట్లు కూడా రావని ఆయన భక్తుడు నిశికాంత్ దూబే అంటున్నారు. ఈసారి బీజేపీకి ఎట్టి పరిస్థితుల్లోనూ 150 సీట్లు దాటవని నేను చెబుతున్నా. రాసిపెట్టుకోండి. బీసీ రిజర్వేషన్లను మోదీ అడ్డుకుంటే ఆయన్ను గద్దె దించి, రాహుల్‌ని ప్రధానమంత్రిని చేసుకొని మా డిమాండ్‌ను నెరవేర్చుకుంటాం" అని రేవంత్ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం కోరుతూ ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో బుధవారం నిర్వహించిన పోరుబాట ధర్నాలో సీఎం రేవంత్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించకుండా కేంద్రం, రాష్ట్రపతి తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. బిల్లులు ఆమోదం పొందే వరకు నిద్రపోయేది లేదన్నారు. బలహీన వర్గాలపై కక్షగట్టిన గత సీఎం కేసీఆర్ 50 శాతం రిజర్వేషన్లు మించకుండా చట్టం చేశారని విమర్శించారు. ఆ చట్టమే ఇప్పుడు రిజర్వేషన్లకు గుదిబండగా మారిందన్నారు. ఆ చట్టాన్ని తొలగించేందుకే ఆర్డినెన్స్ చేశామని చెప్పారు. వెనకబడిన వర్గాల వారికి స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉద్యోగ రంగాల్లో 42 ౧ రిజర్వేషన్లు సాధించేందుకు ఢిల్లీలో ధర్నాకు దిగామని, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా సాధిస్తామని రేవంత్ తెలిపారు. తెలంగాణ ప్రజల శక్తిని మోదీ తక్కువగా అంచనా వేస్తే ఆయనకు తమ తడాఖా చూపిస్తామని చెప్పారు. "తెలంగాణలో కేసీఆర్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాంచందర్‌రావు బీసీ రిజర్వేషన్ల పెంపునకు అడ్డుపడుతున్నారు. వారికి తెలంగాణ బీసీల అవసరం లేదా? బీఆర్‌ఎస్ నాయకులు బీసీ రిజర్వేషన్ల పెంపు ధర్నాకు ఎందుకు రాలేదు? ఆ పార్టీ తెలంగాణతో పేరు బంధంతోపాటు పేగు బంధం కూడా తెంచుకుందా? బీసీ రిజర్వేషన్ల పెంపు ధర్నాను కేటీఆర్ డ్రామా అంటున్నారు. అసలు ఆయన పేరే డ్రామా రావు. కేసీఆర్ కుటుంబమే డ్రామాలతో బతుకుతోంది. అధికారం పోయినా కేటీఆర్ బుద్ధి మారలేదు. ఆ కుటుంబంలోనే ఒకరు రిజర్వేషన్లకు అనుకూలమని, మరొకరు ప్రతికూలమని చెబుతున్నారు. ఇంకొకరు అటూ ఇటూ కాకుండా మాట్లాడుతున్నారు" అని రేవంత్ ఎద్దేవా చేశారు. రిజర్వేషన్ల పెంపు బిల్లులను ఆమోదించకుంటే ఇక ఢిల్లీకి రాబోమని, గల్లీకి వచ్చినప్పుడు బీజేపీ నేతలను పట్టుకుంటామని హెచ్చరించారు. దళితులు, గిరిజనులకు అండగా నిలిచి ఇందిరాగాంధీ దేశ ప్రజల గుండెల్లో ఇందిరమ్మగా నిలిచిపోయారని.. రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన ఐటీ విప్లవంతో అగ్ర కులాల్లో చాలా మంది విదేశాల్లో ఉన్నత స్థాయుల్లో స్థిరపడ్డారని గుర్తుచేశారు. వారి వారసుడిగా వచ్చిన రాహుల్ బీసీలకు న్యాయం చేసేందుకు కంకణం కట్టుకున్నారని, ఆయన ఆశయాలకు అడ్డుతగిలే వారి చిరునామా గల్లంతవుతుందని చెప్పారు. ప్రధానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రపతి దగ్గరున్న బిల్లులు ఆమోదం పొందేలా చూడాలని.. లేకుంటే తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ఫిలిప్పీన్స్‌కు 2 లక్షల టన్నుల బియ్యం

### తెలంగాణ సోనాకు అక్కడ మంచి డిమాండ్
### మన మొక్కజొన్నపైనా ఆసక్తి
### ఫిలిప్పీన్స్ వ్యవసాయ మంత్రితో ఉత్తమ్ భేటీ



**హైదరాబాద్, ఆగస్టు 6:** తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్ దేశానికి ఇప్పటివరకు 30 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేశామని, ఈ ఏడాది మరో 2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పంపేందుకు ఒప్పందం కుదిరిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ మంత్రి ఫ్రాన్సిస్కోతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫిలిప్పీన్స్- తెలంగాణ మధ్య వాణిజ్య సంబంధాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. సమావేశం అనంతరం మీడియాతో ఉత్తమ్ మాట్లాడారు. తెలంగాణలో పండించే ఆర్ఎన్ఆర్- 15048 (తెలంగాణ సోనా) రకం బియ్యానికి ఫిలిప్పీన్స్‌లో మంచి డిమాండ్ ఉందని, అందుకే ఎగుమతుల పరిధిని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఈ చర్చల్లో కేవలం బియ్యమే కాకుండా, తెలంగాణలో పండే మొక్కజొన్న ఎగుమతిపైనా ఫిలిప్పీన్స్ ప్రభుత్వం ఆసక్తి చూపించిందని తెలిపారు. బియ్యంతో పాటు మొక్కజొన్న ఎగుమతులు మొదలైతే ఫిలిప్పీన్స్‌తో వాణిజ్య సంబంధాలు మరింత బలపడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. తమ దేశానికి 20 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉందని ఫ్రాన్సిస్కో చెప్పారని, భవిష్యత్తులో ఈ వాణిజ్యాన్ని మరింత విస్తరించడానికి వీలుంటుందని ఉత్తమ్ వెల్లడించారు. ఫిలిప్పీన్స్ మంత్రిని తెలంగాణ పర్యటనకు ఆహ్వానించగా, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# మరో 25శాతం సుంకం

### భారత్‌పై దిగుమతి సుంకాలను మరో 25% పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం నిర్ణయం



**వాషింగ్టన్/ న్యూఢిల్లీ, ఆగస్టు 6:** భారత్‌పై దిగుమతి సుంకాలను మరో 25౧ పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం నిర్ణయం తీసుకున్నారు. మొత్తంగా భారత్‌పై సుంకాలను 50 శాతానికి పెంచారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ కొనసాగిస్తున్నందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. ఒకవేళ భారత్ ప్రతీకార సుంకాలేమైనా విధిస్తే... తమ టారిఫలను మరింతగా పెంచుతామని హెచ్చరించారు. '24 గంటల్లో భారత్‌పై సుంకాలు పెంచుతాన'ంటూ మంగళవారం ప్రకటించిన ట్రంప్.. అన్నట్టుగానే బుధవారం సుంకాల పెంపు ఉత్తర్వులపై సంతకం చేశారు. ఈ ఉత్తర్వులు ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే ఇప్పటికే విడిగా సుంకాలను నిర్ధారించిన ఉక్కు, అల్యూమినియం, ఫార్మా వంటి ఉత్పత్తులపై మినహాయింపులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండటంతో ఉక్రెయిన్‌పై యుద్ధం కోసం రష్యాకు నిధులు సమకూరుతున్నాయని ట్రంప్ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జూలై 30న భారత్‌పై 25శాతం సుంకాలను విధించారు. అవి ఆగస్టు 7వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. రష్యా చమురు కొనుగోళ్లపై భారత్ వెనక్కి తగ్గకపోవడం, రష్యాతో యూరోపియన్ యూనియన్, అమెరికా కూడా వాణిజ్యం జరుపుతుండటాన్ని భారత్ ఎత్తిచూపడంతో.. మరో 25శాతం కలిపి 50శాతం సుంకాలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా ఉత్పత్తులపై ఇప్పటికే ఉన్న సుంకాలకు ఈ 50 శాతం అదనం కావడం ఆందోళనకరం. కాగా.. భారత్, పాక్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ ట్రంప్ మరోసారి వ్యాఖ్యలు చేశారు. 2028లో అమెరికాలోని లాస్‌ఏంజిలిసలో జరిగే ఒలింపిక్స్‌కు సంబంధించి మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ట్రంప్.. "రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ఆపడానికి గట్టిగా ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే గత ఐదు నెలల్లో.. భారత్, పాక్ యుద్ధం సహా ఐదు యుద్ధాలను ఆపాను. ఇది ఆరోది అవుతుంది.." అని పేర్కొన్నారు. మరోవైపు ప్రస్తుత ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 2028లో జరిగే ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిగా నిలిచే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఆయనతోపాటు విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడే అవకాశం ఉందని చెప్పారు. అమెరికాలో నిబంధనల ప్రకారం.. ఎవరైనా సరే రెండుసార్లకు మించి అధ్యక్షుడు కావడానికి వీల్లేదు. ప్రస్తుతం రెండోసారి అధ్యక్షుడిగా ఉన్న ట్రంప్ మళ్లీ పోటీ చేయలేరు. మరో అభ్యర్థిని రిపబ్లికన్ పార్టీ తరఫున రంగంలోకి దింపాల్సిందే.

**ఇది ఆర్థిక బ్లాక్ మెయిలింగ్: రాహుల్**

ట్రంప్ సుంకాల పెంపు భారత్‌పై ఆర్థిక బ్లాక్ మెయిలింగ్ అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. అసమంజసమైన వాణిజ్య ఒప్పందం దిశగా భారత్‌ను నెట్టే ప్రయత్నమని విమర్శించారు. ప్రధాని మోదీ తన బలహీనతలను అధిగమించి అయినా.. భారత ప్రయోజనాలను దెబ్బతీసే ఈ చర్యను అడ్డుకోవాలంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ట్రంప్ పదే పదే బెదిరింపులు చేస్తున్నా ప్రధాని మోదీ దీటుగా స్పందించడం లేదని... అదానీ వ్యవహారంపై అమెరికాలో దర్యాప్తు జరుగుతుండటమే దీనికి కారణమని రాహుల్ ఆరోపించారు.

### ముస్లిం రిజర్వేషన్ల కోసమే

## కాంగ్రెస్ ధర్నా

### బీసీలపై ఆ పార్టీది మొసలి కన్నీరు
### హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర: సంజయ్



**న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 6**

ముస్లింలకు 10౧ రిజర్వేషన్లు కల్పించేందుకే కాంగ్రెస్ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. బీసీలకు న్యాయం చేయాలన్న నిజాయితీ లేదని, బీసీలపై ఆ పార్టీ మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ధర్నాకు సోనియా, ఖర్గే, రాహుల్ రాలేదని, వాళ్ల కార్యక్రమం ఫ్లాప్ షోగా సాగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఇప్పటికే బీసీలకు 27% రిజర్వేషన్లు అమలు చేస్తోందని చెప్పారు. 42౧ రిజర్వేషన్లలో ముస్లింలకు 10% కల్పిస్తే.. బీసీలకు అదనంగా వచ్చేది 5౧ మాత్రమేనని, పక్కా ప్లాన్ ప్రకారమే మెజారిటీ హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తాము మతపరమైన రిజర్వేషన్లకు విరుద్ధమని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్నట్లుగా బీసీలకే పూర్తిగా 42% రిజర్వేషన్లు అమలు చేస్తా మంటే తాము బిల్లుకు మద్దతు ఇస్తామని, లేకపోతే తీవ్రంగా వ్యతిరేకిస్తామని చెప్పారు. దేశాన్ని 50 ఏళ్ల పాటు ఏలిన కాంగ్రెస్ ప్రధానమంత్రి పదవిని బీసీలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో బూర్గుల నుంచి నేటి తెలంగాణలో రేవంత్ రెడ్డి వరకు ఒక్కరినైనా బీసీని ముఖ్యమంత్రిని చేసిందా అని నిలదీశారు. ఒక బీసీని ప్రధానిని చేసిన ఘనత బీజేపీకే దక్కుతుం దని, కేంద్రంలో 27 మంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చామని, పలు రాష్ట్రాల్లో బీసీ ముఖ్య మంత్రులను నియమించామని తెలిపా రు. తెలంగాణలో సగం జనాభా బీసీలు ఉంటే రాష్ట్ర క్యాబినెట్‌లో సగం మంది బీసీలకు ఎందుకు అవకాశా లివ్వలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ లేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.

## పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

### బిహార్ ఓటర్ల జాబితా సవరణపై కొనసాగుతున్న రచ్చ



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** బిహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) వ్యవహారం పార్లమెంటును కుదిపేస్తోంది. దీనిపై చర్చించాల్సిందేనంటూ విపక్షాలు ఉభయసభలనూ స్తంభింపజేస్తున్నాయి. గత నెల 21న వర్షాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచి రచ్చ కొనసాగుతోంది. 28, 29 తేదీల్లో లోక్‌సభలో, 30న రాజ్యసభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ మాత్రమే సజావుగా సాగింది. మిగతా రోజుల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. బుధవారం కూడా ఇదే జరిగింది. నిరసనల నడుమ కాసేపు సభలు సాగినా.. ప్రతిపక్షాల నిరసనలతో గురువారానికి వాయిదాపడ్డాయి. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎన్నికల కమిషన్ వ్యవహారంపై పార్లమెంటులో చర్చించడానికి వీల్లేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు లోక్‌సభలో స్పష్టంచేశారు. అదీగాక ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ సాగుతోందని.. దానిపై చర్చకు ఆస్కారం లేదని స్పష్టంచేశారు. అయితే గతంలో రాజ్యాంగ సంస్థలపై పార్లమెంటులో చర్చ జరిగిన సందర్భాలు ఉన్నాయంటూ రాజ్యసభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌కు లేఖ రాశారు. ఇదిలా ఉండగా, లోక్‌సభ ఆమోదానికి వచ్చిన జాతీయ క్రీడల పరిపాలన బిల్లు(2025), జాతీయ యాంటీ-డోపింగ్ బిల్లు (2025)లను లోతుగా పరిశీలించేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)కి పంపాలని విపక్షాల ఎంపీలు స్పీకర్‌ను కోరారు. ఈ మేరకు ఆయనకు లేఖ రాశారు. కీలకమైన ఈ రెండు బిల్లులపై విస్తృత ఏకాభిప్రాయం అవసరమని అభిప్రాయపడ్డాయి.

## 11 ఏళ్లుగా భారత్‌లో పారదర్శక పాలన



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** గత 11 ఏళ్లుగా భారత్‌లో పౌరులే కేంద్రంగా పారదర్శక పాలన సాగుతోందని ప్రధాని మోదీ చెప్పారు. ప్రస్తుత సమస్యలను భవిష్యత్ తరాలకు వదిలివేయబోమని, దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడంలో కలిసి పనిచేద్దామని మోదీ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చే లక్ష్యంతో నిర్మిస్తోన్న కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ 10 భవనాల్లో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. భవనాలన్నీ పూర్తయితే ఏడాదికి రూ.1500 కోట్లు అద్దె రూపంలో మిగులుతాయని ప్రధాని చెప్పారు. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ 10 భవనాల్లో కర్తవ్య భవన్-3లో కేంద్ర హెూం, విదేశాంగ, గ్రామీణాభివృద్ధి, పరిశ్రమలు, పెట్రోలియం శాఖల కార్యాలయాలతో పాటు ప్రిన్సిపల్ సైంటిఫిక్ సలహాదారు కార్యాలయం కూడా ఏర్పాటు చేస్తారు.

# ఘనంగా జయశంకర్ సార్ జయంతి

**ప్రత్యేక తెలంగాణ కోసం పరితపించిన జయశంకర్ సార్,**

**ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో సార్ కృషి - టీఆర్ఎస్వి జిల్లా నాయకులు,**



**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి ఆగస్టు 6,**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో జయశంకర్ సార్ కృషి అమోఘమని బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు గుగులోతు రవి నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆలయ సెంటర్లో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్ 91వ జయంతిని ఘనంగా నిర్వహించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సార్ పాత్ర మరువలేనిదని కొనియాడారు. తెలంగాణ కోసం పరితపించిన వ్యక్తి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిని చూడకుండానే పుణ్యలోకాలకు వెళ్లాడని అన్నారు. పుట్టుక నాది, చావు నాది, నా జీవితం బ్రతుకు అంతా తెలంగాణదే అని ఎలుగెత్తి దాటిన గొప్ప మహా నాయకుడు సార్ అని అన్నారు. తెలంగాణ ప్రాంతం ఉన్న అన్ని వర్గాలను కలుపుకొని తన మేధస్సుతో ఏకం చేసి తెలంగాణ ఉద్యమానికి మహోన్నతమైన స్థానంలో ఊపిరి పోసారని ఆయన అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ జ్ఞాపకాలను తెలంగాణకు ఆయన చేసిన కృషిని ఈ జాతి ఎన్నటికీ మరువదని మరువలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కిన్నెర మల్లయ్య, బండి దీపక్ గౌడ్, జాగృతి జిల్లా నాయకులు పేర్ల గణేష్, చిన్నం భాస్కర్, బుడిగె మధు. మంద కృష్ణ, అయిలీ వీరేందర్, భూక్య శ్రీనివాస్, శ్రీశైలం, కృపాకర్, హాథీరామ్, మోడెమ్ రాంబాబు,మంద సంతోష్, రడం ఉపేందర్, ఎల్దీ విజయ్, ఐలి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చట్టాల కేసులో కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు

**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, ఆగష్టు 06**

మోడీ, కెసిఆర్ ల మెడలు వంచి నల్ల చట్టాలు, ఆర్టీసీ ఉద్యమంలో భాగంగా బుధవారం కోర్టుకు హాజరైన వామపక్ష పార్టీల నేతలు.

అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని బి. విజయసారథి, సాదుల శ్రీనివాస్, గౌని ఐలయ్య మండల వెంకన్న డిమాండ్ చేశారు. నాడు నల్ల చట్టాలు రద్దు చేయాలని ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలని చేసిన పోరాటంలో భాగంగా వామపక్ష పార్టీల నేతలు కోర్టుకు హాజరైనారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నేతలు బి. విజయ సారథి, సాదుల శ్రీనివాస్, గౌని ఐలయ్య, మండల వెంకన్న మాట్లాడుతూ... నాడు నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులను రోడ్డు మీద పడేసిన మోడీ చర్యలను నిరసిస్తూ దశలవారీగా ఆందోళనలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి చివరకు మోడీ మెడలు వంచి నల్ల చట్టాలు రద్దు చేసిన చరిత్ర వామపక్ష పార్టీలదే దక్కుతుందని అన్నారు ఆర్టీసీ కార్మికులు 100 రోజుల పాటు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే వారికి సంఘీభావంగా వామపక్ష పార్టీల నేతలు ఆందోళనలో పాల్గొన్నారని గుర్తుకు చేశారు. ఆత్మహత్యల పాలైన ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు అండదండలుగా ఉండి చివరకు నాటి ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ మెడలు వంచి విజయం




సాధించినామని గర్వంగా చెప్పారు. వామపక్షాలు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపి వామపక్ష పార్టీల నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కోర్టుకు హాజరైన వారిలో బి. అజయ్ సారథి, సుధాకర్ రెడ్డి, గుణగంటి రాజన్న, అలవాల వీరన్న, హాలావత్ లింగ్యా నాయక్, జగ్గన్న, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, వరిపల్లి వెంకన్న, చొప్పరి శేఖర్, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, గుజ్జు దేవేందర్, సామ పాపయ్య, మేక వీరన్న, రావుల రాజు, హేమానాయక్ తదితరులు హాజరైనారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**తొవ్వ,గార్ల ఆగస్టు 06**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు గార్ల మండల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డి. రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ జీవిత విశేషాలను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను గౌరవపూర్వకంగా స్మరించుకున్నారు.కళాశాల ప్రాంగణంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధ్యాపకులు ఆయన సేవలపై ప్రసంగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ చరిత్ర, సంస్కృతి పట్ల గౌరవ భావన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామ్మోహన్ రావు, డి. చార్లీ, బి. పున్నం చందర్, జి సుందరయ్య, ఏ. రాజేష్, ఎన్. స్వరూపరాణి, కే. హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి పోరాట దినోత్సవ సభను విస్తృతం చెయ్యండి

**ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు జి సక్రు పిలుపు**

**తొవ్వ, గార్ల ఆగస్ట్ 06**

ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి పోరాట దినోత్సవం గ్రామ గ్రామాన, గూడంలలో విస్తృతంగా జరపాలని ఏఐటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకులు జీ సక్రు పిలుపునిచ్చారు.బుధవారం గార్ల మండల పరిధిలోని ఎస్టి కాలనీ అంజనపురం తదితర గ్రామాల్లో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విస్తృతంగా నాటు కూలీల వద్ద వారితో నాటు వేసుకుంటూ ప్రచార నిర్వహించారు.అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా మొక్కలు నాటుతూ అడవి ప్రాంతంలో బతికే అటువంటి గిరిజనుల పైన ధమనకాండను కొనసాగిస్తూ వన్ ఆఫ్ సెవెంటీ ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కుల్ని కాలరాస్తూ గిరిజన చేతుల్లోని భూములను లాక్కుంటున్నారని, అలాగే నేడు మధ్య భారతంలో ఆపరేషన్ కగారి పేరుతో ఆదివాసి గుడాల కింద ఉన్నటువంటి



భూముల్లోని ఖనిజ సంపదను దోపిడీ చేయడానికి బడా కార్పోరేట్ కంపెనీలకు ఆ భూములను అప్పజెప్పడానికి మావోయిస్టుల పేరుతో అమాయక ఆదివాసి ప్రజలను ఎన్కౌంటర్ల పేరా హత్యదావిస్తున్నారని దీనిని పౌర సమాజమంతా ఖండించవలసిన అవసరం ఉందని, పోడు భూములు సాగు చేసుకుంటున్న ఆదివాసి గిరిజన ప్రజల పైన ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని అటవీ భూములను కార్పోరేట్ మైనింగ్ కంపెనీలకు టైగర్ జోన్లకు ఫార్మా కంపెనీలకు ఫీల్డ్ ఫైరింగ్ లకు కేటాయించవద్దని మావోయిస్టుల పేరుతో ఆదివాసీల పైన జరుగుతున్న దాడులను తక్షణమే ఆపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ భారతి, రజిత, భువనేశ్వరి, బంగారి, బుజ్జి, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కుంబం నారాయణ పార్థివ దేహానికి
# నివాళి అర్పించిన ఎమ్మెల్యే

**తొవ్వ, ఇబ్రహీంపట్నం, ఆగస్టు 6**

రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పి.ఎ) కుంబం శ్రీనివాస్ తండ్రి కుంబం నారాయణ బుధవారం మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాల యమాజీ చైర్మన్ సత్తు వెంకటరమణరెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రయ్య మంచాలమండలం అధ్యక్షులు చీరాల రమేష్ మాజీ డైరెక్టర్ యండిజానీపాషా, యూత్ నాయకులు జెర్కొని రాజు , భరత్ కుమార్ శివ ప్రసాద్ శివసాయి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



## వాటర్ షెడ్ పథకం కింద వ్యవసాయ సబ్సిడీరైతులకు అవగాహన సదస్సు



**తొవ్వ, ఇబ్రహీంపట్నం, ఆగస్టు 6**

వాటర్షెడ్ పథకం కింద వ్యవసాయ పనిముట్లు 75% సబ్సిడీ తో అందిస్తున్నట్టు రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆరుట్ల పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ కోరారు బుధవారం ఆరుట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ వాటర్ షెడ్ కింద రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ కింద అందిస్తున్నామని 25 శాతం రైతులు భరిస్తే మిగతా 75 శాతం ప్రభుత్వం భరిస్తుందని తెలియజేశారు 31 రకాల పనిముట్లు ఈ పథకం కింద అందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వాటర్షెడ్ సాంకేతిక నాయకులు మహేష్ ప్రజా గళం భూపాల్ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి అశోక్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**పుట్టగానే బిడ్డకు తల్లిపాలు పట్టించాలి,**

**అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవాలు**

**అంగన్వాడి సూపర్వైజర్ రమణ,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి ఆగస్టు 6,**

బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం అని అంగన్వాడి సూపర్వైజర్ రమణ తెలిపారు, బుధవారం మండలంలోని మోదుగుల గూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం పుట్టగానే బిడ్డకు తల్లిపాలు పట్టివ్వటం చాలా మంచిదని అన్నారు. బిడ్డ దృఢంగా బలంగా ఉండాలంటే తల్లిపాల తోటే ఉంటారని అన్నారు. బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు సమృద్ధిగా తల్లిపాలు తాగితే ఏ రోగాలు దరి చేరని అన్నారు. బిడ్డ పుట్టిన గంటన్నరలోపే ముర్రుపాలు పట్టించాలని సూచించారు. ఉరుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని మెదడు చురుగ్గా పనిచేస్తూ పాపాయి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తల్లి ఆకుకూరలు కూరగాయలు హోలీవుడ్ ఆహారంలో తీసుకోవాలని అప్పుడే తల్లిదగ్గర బిడ్డకు సరిపోను పాలు ఉంటాయని అన్నారు. బిడ్డకు తల్లిపాలు సులభంగా జీర్ణమై చక్కటి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. బిడ్డ బాడీలోకి బ్యాక్టీరియా చదవడం తల్లిపాలు శక్తిగా వలయంగా రక్షణ కవచంగా ఏర్పడి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్.శైలజ, ఆర్ రజిత, కె. అరుణ, కే.కళమ్మ, సరిత, పిల్లల తల్లిదండ్రులు. అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ కలెక్టరేట్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘన నివాళి



**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, ఆగష్టు 06:**

బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ నరసింహస్వామి, ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ కిరణ్, డీవిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డీహెచ్ఎస్ఓ మరియన్న, మత్స్య శాఖ అధికారి వీరన్న, మైనింగ్ అధికారి వెంకట రమణ, యూత్ వెల్ఫర్ అధికారిని జ్యోతి, సూపర్డెంట్ రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇర్సులాపురం ఎంపీటీసీ బరిలో దొంతు నర్సయ్య.



**బయ్యారం,తోవ్వ, ఆగస్టు 6.**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇర్సులాపురం ఎంపీటీసీ బరిలో స్థానికుడు దొంతు నర్సయ్య గౌడ్ నిలబడడానికి సిద్ధంగా ఉన్నానని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఇర్సులాపురం,కోటగడ్డ గ్రామ ప్రజలు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నానని,పార్టీ తరఫున బి ఫామ్ ఇవ్వని యెడల ఇండిపెండెంట్ అభ్యర్థిగా నైనా పోటీ చేస్తానని రెండు గ్రామాల ప్రజలు నా వ్యక్తిత్వాన్ని చూసి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ప్రజల అభీష్టం మేరకు నేను ఎంపిటిసి కీ పోటీ చెయ్యడానికి నిర్ణయం తీసుకున్నానన్నారు.నేను గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నా అభిమానులు అందరికీ తెలియజేస్తున్నా.పార్టీలు మారకుండా ఒకే పార్టీ ఉండి దశబ్దాలుగా జెండా మోస్తూ కోటగడ్డ గ్రామంలో 30 సంవత్సరాల నుండి నిజాయితీ ఉన్నానని అందరూ పార్టీలు మారిన నిజాయితీగా నేను కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ ప్రజలందరికీ డాక్టర్ గా సేవలందిస్తూ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించానని ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను కోటగడ్డలో ఎగరేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు.ప్రజలు నా వైపు ఉన్నారని గెలుపు తప్పకుండ సాధిస్తానన్నారు.

# బయ్యారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**లెనిన్ వత్సల్ టోప్పో.**

**-సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి.**

**-నిత్యం వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.**



**బయ్యారం,తోవ్వ,ఆగస్టు 6.**
బయ్యారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఈ సందర్భంగా వారు సీజనల్ వ్యాదులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.పెషంట్లు వస్తున్నందున సిబ్బంది ఆసుపత్రి పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండాలని, మందులు సరిపడా నిల్వ ఉంచుకోవాలని,పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. గ్రామాల్లో మెడికల్ క్యాంపులు, ర్యాపిడ్ టెస్టు నిర్వహించాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని, నీటి నిల్వ ప్రాంతాల్లో బ్లీచింగ్ చేపించాలని, సీజనల్ న వ్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలన్నారు.అనంతరం మండల కేంద్రములోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి 10 వ,తరగతి పాఠ్యాంశాలు,విద్యార్థుల ప్రోగ్రెస్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు విజయకుమార్,ఎంపిడిఓ విజయలక్ష్మి,ఎమ్ఈఓ దేవేంద్ర చారి,పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,ఏఎన్ఎమ్ లు,ఫార్మాసిస్టు రామ్ నర్సయ్య,ల్యాబ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బహుజన పీడిత వర్గాల ప్రజా గొంతుక ప్రజాయుద్ధనౌక గద్దర్

**గుగులోతు కిషన్ నాయక్**



**తొవ్వ, ప్రతినిధి. ఆగస్ట్ 06**
సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ రెండో వర్ధంతి ని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించి ప్రజాయుద్ధనౌక గద్దర్ కు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ హాజరై మాట్లాడుతూ గద్దర్ అత్యంత పేదరికంలో దళిత కుటుంబంలో జన్మించి అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే ఆర్ఈసి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతూ ఆర్ ఎస్ యు విద్యార్థి సంఘంలో పనిచేస్తూ అనేక కార్యక్రమాలలో పాల్గొనరన్నారాని తెలంగాణలో దళిత గిరిజన బహుజన పీడిత వర్గాల కోసం కాలుకి గజ్జ కట్టుకొని గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకై నిలబడ్డారు. ఉద్యమాల్లో పనిచేస్తున్న బ్యాంకు ఉద్యోగాన్ని సంపాదించి కొంతకాలం పనిచేసిన అనంతరం విప్లవ ఉద్యమాలకు ఆకర్షితులై కొన్ని సంవత్సరాలపాటు అజ్ఞాత జీవితం గడిపారు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పాట రూపంలో రూపంలో తెలంగాణ ప్రజల గొంతుకగా చివరి వరకు నిలబడ్డారని తన జీవితాంతం ప్రశ్నించే గొంతు గా కిందివర్గాల హక్కుల కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సామ పాపన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దొడ్డేల రామ్మూర్తి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి భూక్య శ్రీనివాస్ గిరిజన హక్కుల సంఘం జ్లి కన్వీనర్ వాసం ఆనంద్ అడ్వకేట్ జరుపుల బుద్ధియా నాయక్ డిప్యూటీ తాసిల్దార్ ఉప్పలయ్య భగత్ సింగ్ స్టడీ సర్కిల్ చేకూరి గణేష్, చెన్నూరి వెంకన్న, గడి సందు రామన్న, రసమాల ఎల్లయ్య, దుర్గి నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# నింగికెగసిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత " గుండెపాక ఉప్పలయ్య"

**ఉద్యమ నేతకు కడసారి వీడ్కోలు పలికిన ప్రజా సంఘాలు,**

**వివిధ పార్టీల నేతలు కన్నీటి సంద్రమైన నెల్లికుదురు**



**తొవ్వ, నెల్లికుదురు, ఆగస్టు 06**
మండల కేంద్రమైన నెల్లికుదురు పట్టణానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక సభ్యుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెపాక ఉప్పలయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన ప్రప్రదమంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా ప్రస్థానం ప్రారంభించి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అదే క్రమంలో ఎన్టీఆర్ ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీలో క్రియాశీల సభ్యుడిగా చేరి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా జిల్లా బాధ్యులుగా సేవలందించారు. అనంతరం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఏర్పాటు చేసే క్రమంలో సభ్యుడుగా క్రియాశీలక భూమిక పోషించారు. ఈ ప్రాంతంలో ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేశారు. అదే తరహాలో తెలంగాణ రాష్ట్ర సాధనలో సైతం పాల్గొని అందరినీ మమేకం చేశారు. అలాంటి మంచి వ్యక్తి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి కాగా బుధవారం మండలంలోని పలు గ్రామాల నేతలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నేతలు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంచి మనసున్న నేతను కోల్పోవడం చాలా బాధాకరమని వారు విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి అంత్యక్రియలో పాల్గొన్నారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు హెచ్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, మాల మహానాడు జాతీయ కార్యదర్శి అసోద భాస్కర్, కాంగ్రెస్ యువనేత ఆకుతోట సతీష్, మాజీ సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెన్నకుల శ్రీనివాస్, ఉద్యమ నేత వీర గాని మల్లేశం గౌడ్, పులి రామచంద్రు, హలవత్ లింగ్యా నాయక్, మాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, పెరుమాండ్ల జగన్ గౌడ్ తో పాటు జర్నలిస్టులు తదితరులు ఉన్నారు

# పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం



**బయ్యారం,తోవ్వ,ఆగస్టు 6.**
బయ్యారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పీజీ రోడ్డు పాఠశాలలో ఎస్జిటీ ఉపాధ్యాయునిగా కొంతకాలం పనిచేసి ప్రమోషన్ పై ఎంపీ యుపిఎస్ కొత్తగూడ పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు తీగల రమేష్ కీ పాఠశాల ఎచ్ఎం ఆర్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా ఆత్మీయ సన్మాన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవేంద్ర చారి,కాంప్లెక్స్ ఎచ్ఎంలు లింగరాజు,శ్రీనివాస్, ఉపాధ్యాయులు బయ్యారం వీరన్న,ఉప్పలయ్య,భావ్ సింగ్,భద్రు నాయక్,కుమారి, బసవ వెంకన్న, ప్రవీణ్,వెంకటరమణ సన్మాన గ్రహీత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**-ఎడిఏ శ్రీనివాసరావు**

**బయ్యారం,తోవ్వ,ఆగస్టు 6.**



మండలంలోని ఎరువులు-పురుగు మందుల షాపులపై మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు ఫర్టిలైజర్,ఫెస్టిసైడ్స్ షాపులలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.బుధవారం బయ్యారం మండల కేంద్రంలోని లక్ష్మి గణేష్, రైతు-మిత్ర,కొత్తపేటలోని మదీనా ట్రేడర్స్,శ్రీ దివ్య ట్రేడర్స్,షాపులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.దీనిలో భాగంగా ఫర్టిలైజర్స్ షాపుల్లో స్టాక్, స్టాక్ బోర్డు,బిల్ పుస్తకాలు పరిశీలించారు.ఎరువులు దుకాణలు యజమానులు యూరియా కృత్రిమ కొరత సృష్టించినా,ఎక్కువ ధరలకు అమ్మినా,అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఎరువుల షాపుల యజమానులను హెచ్చరించారు.ఈ యొక్క తనిఖీలలో మండల వ్యవసాయధికారి బి.రాంజీ, మహబూబాబాద్ టెక్నికల్ ఏవో రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు,నాగరాజు, ఫయాజ్ పాల్గొన్నారు

# జాతీయ నూలు పురుగుల నివారణపై ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం



**యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి :ఆగస్టు 6**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజు జాతీయ నూలు పురుగుల నివారణ కార్యక్రమం పై ఎంపీడీవో జలంధర్ రెడ్డి అధ్యక్షతన మండల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు.ఆగస్టు 11 జరుగు జాతీయ నూలు పురుగుల నివారణ దినంను పురస్కరించుకొని రెండు సంవత్సరాల పిల్లల నుండి 19 సంవత్సరాల వరకు ఆల్బెండజోల్ టాబ్లెట్ ని ప్రతి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మండల వైద్య అధికారుల సమక్షంలో మాత్రలు పిల్లలకు వేయబడనని, ఈ మాత్రలు రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు వర్గాల పిల్లలు ఈ మాత్రలు వేసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. 11 ఆగస్టు న హాజరు కాని పిల్లలకు ఆగస్టు 18న ఈ నివారణ మాత్రలు వేస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ జ్యోతి పిహెచ్ సి వర్కట్ పల్లి, డాక్టర్ ప్రసీద్ పిహెచ్ సి వలిగొండ, డాక్టర్ ఖాజా ఖురేసి వెల్వర్తి, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, వెంకటేశ్వర్లు రేణుకా దేవి, బాలమణీ అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, ఆగస్టు, 06:**
స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత, ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో వారిచిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానివాళులుఅర్పించరు.ఈ కార్యక్రమంలో కాస ప్రవీణ్ కోరే సుధాకర్ వల్లపు శ్రీను వేజల్ల కిషన్ రావు తిరుపతిరెడ్డి ఎస్ కే మౌలానా ఎస్ కే యాకుబ్ పాషా బందారపు శ్రీను తేజావత్ బాలు నాయక్ మరి రామస్వామి ఎండి అజార్ కుందన పెల్లి శైలజ నేలమారి నాగరాజు ముద్దంగుల సంపత్ కోరే రాము వద్దే రాజశేఖర్ బానోతి ఈర్యా మండల నాయకులు,ముఖ్య కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం

**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, ఆగస్టు,06:**



చెన్నారావుపేట మండల కేంద్రంలో ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమం చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని గడప గడపకూ బిజెపి సందేశాన్నిచేరవేశారు. అనంతరం గడప గడపకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాల నువివరించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల పట్ల చేస్తున్న మోసాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణప్రజలనువంచిస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పి బిజెపికి అండగా నిలవాలని ప్రజలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంక దువ్వ రంజిత్ ,సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య ,ప్రదాన కార్యదర్శులు మురహరి విజయ్ ,కిసారిసాంభరాజు ,జిల్లా బీజేవైఎంకార్యదర్శి ఎర్ర రాజు ,ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి , మండల కార్యదర్శిలక్ష్మీనర్సయ్య ,మరాఠి ఉప్పలయ్య , కాటి హరీష్,పడిదం హరి కృష్ణ,నరేష్, సంతోష్,నరేష్,సీనియర్ నాయకులు మండల ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దండే మైసమ్మ బోనాల వేడుకలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీపీసీసీ**

**వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**



**తొవ్వ ,ప్రతినిధి ,ఆగస్ట్ 06**

పాలకుర్తి మండలం దర్ధపల్లి గ్రామంలో ఘనంగా దండే మైసమ్మ బోనాల వేడుకలు నిర్వహించారు ఈ బోనాల జాతరలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి .పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. గ్రామస్తులు, మహిళలు, యువత పెద్దఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.. ఈ సందర్భంగా జాన్సీ రాజేందర్ రెడ్డి లు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రం యొక్క ఆరాధనా సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి పండుగలు సాంప్రదాయాలను కొత్త తరాలకు పరిచయం చేస్తాయనే విషయాన్ని తెలిపారు. మహిళల భక్తి శ్రద్ధకు, సమాజంలో వారి పాత్రకు బోనాల పండుగ ప్రతిరూపమనికార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

## చెర్లపాలెం గ్రామంలో ఘనంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ

**భక్తి ప్రపత్తులతో పాల్గొన్న హనుమండ్ల కుటుంబం**



**తొవ్వ ,ప్రతినిధి ,ఆగష్టు 04:**

మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో బుధవారం ఘనంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు ఈ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మహా అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "అన్నదానం మహాపుణ్య కార్యం. స్వామివారి ఆశీస్సులతో ఈ పునఃప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు అన్నప్రసాదం అందించడంలో భాగస్వాములు కావడం మాకు గర్వకారణం అని తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తిశ్రద్ధలు అలవోకగా కనిపిస్తున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామ సమాజాన్ని మరింత శక్తిమంతంగా తయారుచేస్తాయని వారు పేర్కొన్నారు. ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ మహా అన్నదానం ద్వారా స్వామి వారి కృప గ్రామానికి, గ్రామస్థులకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, మండల స్థాయి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం ఉదయం నుండి సాయంత్రం వరకు నిరంతరం సాగింది.

## గుండం రాజు పల్లి గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

**68 మందికి వైద్య పరీక్షలు - ఎం.ఎల్.హెచ్.పి అంజలి**



**తొవ్వ, చిన్న గూడూరు ఆగష్టు. 06**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశాల మేరకు కౌసల్య దేవి పల్లి ఉపకేంద్రము గుండం రాజు పల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో 68 మందికి బిపి మరియు షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది. ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవలసిన తాగే నీరు తినే ఆహార పదార్థాలు జాగ్రత్తలు వారంలో రెండు రోజులు మంగళవారం మరియు శుక్రవారం రోజు ఇంట్లో వాడుకునే నీరు నిల్వ చేసుకునే పాత్రలు శుభ్రం చేసి ఆరబెట్టాలని ఎం.ఎల్.హెచ్.పి జి. అంజలి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఏఎన్ఎం నిర్మల, ఆశాలు ధనమ్మ, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసం

**తిరిగి బిఆర్ఎస్‌కు చేరుతున్న జనం**

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు**



**తొవ్వ ,ప్రతినిధి ,ఆగస్ట్ 06:**

కాంగ్రెస్ పార్టీ ప్రజలను రైతులను నమ్మి వచ్చిన కార్యకర్తలను మోసం చేసిందని అందుకే కాంగ్రెస్ పార్టీ నేతలు మోసపోయామని ... తిరిగి బి ఆర్ ఎస్ కు చేరుతున్నారని మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు ,బుధవారం పాలకుర్తి మండలం లో వివిద గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నుండి భారీగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి హయంలో పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి శూన్యమని గమనించారని అన్నారు కేసీఆర్ నాయకత్వంలోనే ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని, అభివృద్ధికి ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామన్నారు ,ఈ కార్యక్రమంలో మంచుప్పుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ బొమ్మగాని కొమురయ్య, వల్మీడీ గ్రామ తాజా మాజీ ఎంపిటిసి తాళ్ల సోమనారాయణ, ముత్తారం గ్రామం నుండి బొమ్మ గాని సమ్మయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మూఢవత్ భాష, మూడవ సంతోష్, ధారావత్ దేవ్లి, కాంగ్రెస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు, భూక్యా లక్కు, కునుసోత్ మహేందర్, గ్యార సారంగం, కోతుల బాధ గ్రామం నుండ %ూాజూ% డైరెక్టర్, గ్రామ రైతు కోఆర్డినేటర్ ఏనుగు అంజిరెడ్డి, గుడికుంట తండా నుండి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ బాలాజీ, భనోత్ యాకు, బానోత్ బిక్కోజి,బానోత్ హరిచందర్, భూక్య శ్రీను, బానోత్ బాలోజీ, ధరావత్ రాజన్, మరియు దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ చేరారు ఈ కార్యక్రమంలో నాయకులూ పసునూరి నవీన్ పుస్కురి శ్రీనివాస రావు నల్ల నాగిరెడ్డి బొబ్బల అశోక్ రెడ్డి మాచర్ల ఎల్లయ్య కారుపోతుల వేణు ముస్కు రాంబాబు కడుదుల కరుణాకర్ రెడ్డి పాలకుర్తి పట్టణ అధ్యక్షులు జరుపుల బాలు నాయక్,కత్తి సైదులు వల్మిడి మాజీ సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్ జిల్లా యువజన నాయకులు గుగ్గిళ యాకయ్య సెల్ మండల అధ్యక్షులు యాకుబ్ నాయక్ %ూ% సెల్ మండల అధ్యక్షులు.. తదితరులు పాల్గొన్నారు....

## పాఠశాలలకు నిధులు మంజూరు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మలిశెట్టి వేణు.**

**తొవ్వ ,కురవి ,ఆగస్ట్ 06:**



మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కొత్తూరు (సి) గ్రామ శివారు గుజిలి తండ. కొర్లకుంట తండ గ్రామ ప్రాథమిక పాఠశాలలు పునః ప్రారంభించిన నేఫధ్యంలో పాఠశా లలకు నిధులు మంజూరు చేయాలని బుధవారం విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రాజీవ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మలిశెట్టి వేణు.వినతి పత్రం పరిశీలించి . తక్షణమే నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చినట్టు మండల నాయకులు తెలిపారు .

## సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

**సమాజ వికాసానికి తోడ్పడదాం**

**నూతన ఎస్ఐ. ఎంపిడిఓ , ను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తగూడ ఐజేయూ మండల కార్యవర్గం...**

**తొవ్వ,కొత్తగూడ ఆగస్టు 6**





:ప్రజల సమస్యలను వెలికితీసి వెలుగులోకి తెచ్చే జర్నలిస్ట్ లు,సమస్యల పరిష్కారం కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే అధికారులు కలిసి పనిచేద్దాం అని మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అని కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్,ఎంపిడిఓ రోజా రాణి అన్నారు.నూతనంగా కొత్తగూడ ఎస్ .ఐ గా బాధ్యతలు స్వీకరించిన రాజ్ కుమార్ అదేవిదంగాఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన రోజా రాణి లను టియు డబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అద్యక్షులు షైక్ సల్మాన్ పాషా ఆద్వర్యంలో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఈ అధికారులను శాలువతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా నాయకులు శెట్టి పరుశురాం,ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్,దేసు వేంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, ముఖ్య సలాదారులు బొజ్జ సునీల్,చాపల శ్రీనివాస్ ,నాంపల్లి రాజు కుమార్,శ్రీహరి,భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు చల్లంగా ఉండాలని. ముత్యాలమ్మ తల్లికి బోనాలు చేసిన గ్రామాల ప్రజలు

తొవ్వ, నెల్లికుదురు. ఆగస్టు 06



ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి కి బోనాలు చేసి మొక్కలు చెల్లించడం ఆనవాయితీ. ఈ క్రమంలోనే మండల కేంద్రమైన నెల్లికుదురుతో పాటు ఎర్రబెల్లి గూడెం, మునిగల వీడు, శ్రీరామగిరి, రామన్న గూడెం, పార్వతమ్మ గూడెం, ఆలేరు, వావిలాల తదితర గ్రామాల్లో ముత్యాలమ్మ తల్లి కి గ్రామస్తులు బోనాలు చేసిమొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు తలంటు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి అమ్మవారికి నైవేద్యం వండుకొని కుటుంబ సభ్యులు అందరూ గ్రామదేవత అయిన ముత్యాలమ్మ తల్లి వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేసి బోనాలు చెల్లించారు. గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు

## గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ దగ్ధం

**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, ఆగస్టు 06**



ఖానాపూర్ మండలంలోని మనుబోతుల గడ్డ బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులుబానోత్ ఈర్యా నాయక్ గారి స్వరాజ్ ట్రాక్టర్ ను మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు డీజిల్ పోసి అగ్గిపుల్లతో అంటించారు ఇంతకుముందు కూడా ఇదే గ్రామంలో గ్రామపార్టీఅధ్యక్షులు ట్రాక్టర్ కూడా నిప్పుతో అంటించినారు ఇది ఎవరో కావాలని వారిని టార్గెట్ చేసి ఆర్థికంగా దెబ్బ కొట్టాలని చూస్తున్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.విషయం తెలుసుకున్న ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఈర్యానాయక్ పరామర్శించి ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎస్సైతో మాట్లాడి దీనికి బాధ్యులైన వారిని వీలైనంత తొందరలో పట్టుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గారితో స్థానిక మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లెపు శ్రీను, మాజీ ఎంపీటీసీ పూలు నాయక్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తేజావత్ బాలు నాయక్, మాజీ కో ఆప్షన్ ఎస్.కె మస్తాన్, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ ఎస్.కె నాగుల్ మీరా, శివరాత్రి కుమార్, లాలు కిస్టు ఈర్యానాయక్, డోలి నరసింహ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా జన్మదిన వేడుకలు



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, ఆగస్టు,06:**

నర్సంపేట మాజీ శాసనసభ్యులు జనహృదయనేతనర్సంపేట అభివృద్ధిలో తన మార్కును చూపించినటువంటినాయకుడు, పాకాలకు గోదావరి నీటిని అందించిన శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగానిర్వహించడంజరిగింది.స్థానిక మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ గార్లు కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ కే మౌలానా కాస ప్రవీణ్ వల్లేపు శ్రీను కోరే సుధాకర్ వేజిల్లా కిషన్ రావు కుందన పెల్లి శైలజ ఎస్ కే యాకుబ్ పాషా బంధారపు శ్రీను తేజావత్ బాలు నాయక్ ఎండి అజార్ ఎస్.కె నజీర్ తిరుపతి రెడ్డి మర్రి రామస్వామి నెల మారి నాగరాజు కోరే రాము ముద్దంగుల సంపత్ వడ్డే రాజశేఖర్ మరియు బి ఆర్ ఎస్ పార్టీకార్యకర్తలుపాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ త్యాగం మరువలేది

**మాజీ మంత్రి దయాకర్ రావు**



**తొవ్వ ,ప్రతినిధి ,ఆగస్ట్ 06:**

సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి, తెలంగాణ ప్రజలను జాగృత పరచి, రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని మాజీ మంత్రి దయాకర్ రావు కొనియాడారు గురువారం ప్రొఫెసర్ జయంతి సందర్భంగా తోటురు మండల కేంద్రంలో మహానీయుడికి విగ్రహనికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లుఅర్పించారు .ఈ కార్యక్రమంలో SRR ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఉత్సవ కమిటీ నాయకులు, తొర్రూర్ మండల పార్టీ, రాయపర్తి మండల పార్టీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బోనమెత్తిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**తొవ్వ ,పాలకుర్తి ,ఆగస్ట్ 06:**



పాలకుర్తి మండల కేంద్రం లోని దర్దేపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగే దండెమ్మ తల్లి బోనాలు పెద్దమ్మ తల్లి బోనాలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామా ప్రజలతో కలిసి బోనమెత్తి ప్రత్యేక పూజలు చేసి నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ నాయకులు కార్యకర్తలు,యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవానికి తెలంగాణ జాగృతి నాయకత్వం వహిస్తుంది

**ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధనకు కృషి**

**సామాజిక తెలంగాణ సాధన కోసం ఏ ఒక్క అంశాన్ని వదిలిపెట్టబోం**

**బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయి**





**తొవ్వ ,ప్రతినిధి ,ఆగస్ట్ 06**

:రాష్ట్రంలో సామాజిక విప్లవానికి తెలంగాణ జాగృతి నాయకత్వం వహిస్తుందని, సాంస్కృతిక విప్లవంతో పాటు సామాజిక విప్లవాన్ని ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ సాధనకు ఒక్క అంశాన్ని వదిలిపెట్టబోమని తేల్చిచెప్పారు. బుధవారం నాడు బంజారాహిల్స్ లోని జాగృతి ప్రధాన కార్యాలయంలో తెలంగాణ జాగృతి ఆవిర్భావ ఉత్సవాలు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జాగృతి ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్సీ కవిత జాతీయ పతాకం, తెలంగాణ జాగృతి జెండా ఎగరవేశారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి ఎమ్మెల్సీ కవిత పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిన తర్వాత సామాజిక తెలంగాణ కోసం, బీసీల కోసం ఉద్యమం చేస్తానని ప్రొఫెసర్ జయశంకర్ సార్ అనేవారని గుర్తు చేశారు. ప్రపంచీకరణ, కార్పొరేట్ల నేపథ్యంలో వృత్తి పనులు నాశనమవుతున్న క్రమంలో సామాజిక విప్లవం రావాలి అనే ఆకాంక్షించేవారని, భౌగోళిక తెలంగాణ సాధనతో పాటు సామాజిక తెలంగాణ ధ్యేయంగా ఉండాలని చెప్పేవారని, కాబట్టి ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్ఫూర్తితో తెలంగాణ జాగృతి పనిచేస్తుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తాను చేపట్టిన 72 గంటల పాటు నిరహార దీక్షను ప్రభుత్వం భగ్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన ధర్నా కోసమే తన దీక్షను భగ్నం చేశారని ఆరోపించారు. బీసీ బిల్లుల ఆమోదానికి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రపతిని కలవాలని, గవర్నర్ ఆర్డినెన్సు జారీ చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించాలని డిమాండ్ చేశారు. అటువంటి నిర్దిష్టమైన చర్యలు చేపట్టకుండా ఎన్ని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చినా బీసీ బిడ్డలను మోసం చేస్తున్నట్లేనని సూచించారు. కాంగ్రెస్ దొంగ ధర్నాలు కాదు.... ఫలితం వచ్చే చర్యలు చేపట్టాలి అని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం కలిసి బీసీలను మోసం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కోడానికి బీజేపీ అన్ని ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. బీజేపీ బీసీ వ్యతిరేక వైఖరికి ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లలో ముస్లింల రిజర్వేషన్లు ఉన్నారా లేదా అన్నదానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని, రాష్ట్ర ప్రభుత్వమే స్పష్టత ఇవ్వకముందే అందులో ముస్లిం రిజర్వేషన్లు ఉన్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ఎలా తెలుసు ? అని ప్రశ్నించారు. నాటకాలు ఆడుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తెలంగాణ బీసీలు బుద్ధిచెబుతారని హెచ్చరించారు. అఖిలపక్షాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకెళ్లాలని, ఈ మేరకు అన్ని పార్టీల రాష్ట్ర అధ్యక్షులకు లేఖ రాయాలని డిమాండ్ చేశారు. కాగా, తెలంగాణ సాంస్కృతి పరిరక్షణ కోసం తెలంగాణ జాగృతి ఏర్పడిందని, కేసీఆర్ చెప్పిన అనేక అంశాలను ప్రాతిపదికన చేసుకొని వారు చూపిన బాటలో ఉద్యమాలు చేశామని వివరించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన అంశాలను దారిదీపాలుగా, మార్గదర్శకంగా తీసుకొని ముందుకెళ్లామని, ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్ఫూర్తిని ముందు తరాల వారికి పంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి సందర్భంలో కచ్చితంగా తెలంగాణ జాగృతి ఇంకా బలంగా పనిచేయాలని, చేసే ప్రతీ పనిలో తెలంగాణ సోయి ఉండాలని చెప్పారు. సామాజిక తెలంగాణ సాధన అంటే ఢిల్లీకి పోయి ఉట్టి ధర్నాలు చేయడం కాదని, సామాజిక తెలంగాణ అంటే గ్రామ గ్రామాన ప్రతీ ఒక్కరి జీవన శైలిలో మార్పులు తీసుకురావడమని అన్నారు. తెలంగాణ జాగృతి సంస్థను మరింత బలోపేతం చేయడానికి మరిన్ని కమిటీలు వేస్తున్నామని తెలియజేశారు. తెలంగాణ జాగృతి ఆవిర్భావ ఉత్సవాల్లో జాగృతి నాయకులు నవీన్ ఆచారి, వరలక్ష్మీ, రూప్ సింగ్, సంపత్ గౌడ్, మరిపెల్లి మాధవి, కొట్టాల యాదగిరి, రాము యాదవ్, అర్చనా సేనాపతి, శ్రీకాంత్ గౌడ్, లలితా యాదవ్, మహేందర్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**సిఐ సర్వయ్య**



**తొవ్వ ,కేసముద్రం, ఆగస్టు06:**

సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వే అన్నారు. బుధవారం కల్వల మోడల్ స్కూల్ సైబర్ మోసాలపై అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సి పాల్ పరిమి నవీన్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా సీఐ సర్వయ్య పాల్గొని ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్ మోసం బాగా జరుగుతున్నాయి.ఎవరికి ఓటిపి చెప్పవద్దు చిన్న చిన్న లోన్స్ యాప్ ద్వారా తీసుకోకూడదు ముఖ్యంగా అమ్మాయిలు ఇంస్టాగ్రామ్ లో వాట్సాప్ లో డీపీగా మీ ఫోటోలు పెట్టకూడదని సూచించారు.విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉండి నైతిక విలువలు సంపాదించాలి గురువులకు మీ తల్లిదండ్రులకు పేరు తెప్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్, రెండవ ఎస్సై నరేష్, ఉపాధ్యాయులు వీరబాబు, యాకయ్య, కృష్ణ,పార్థసారథి, రమేష్, చంద్రమోహ న్,చంద్రశేఖర్, సోమయ్య,సురేందర్,నరసయ్య, దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్ట ర్ లలిత తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.

**తొవ్వ ,కేసముద్రం ,ఆగస్టు06:**



ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ప్రిన్సిపాల్ డా.డి. రాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని అధ్యాపకుల సమన్వయంతో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, మైసయ్య, రాజు, యాదగిరి, ప్రవీణ్,మున్ని, డా. రమేష్, రమాదేవి, మంజుల, రవి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ జీవిత విశేషాలను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను గౌరవపూర్వకంగా స్మరించుకున్నారు.కళాశాల ప్రాంగణంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధ్యాపకులు ఆయన సేవలపై ప్రసంగాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ చరిత్ర, సంస్కృతి పట్ల గౌరవభావన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడిందని పేర్కొన్నారు.

# మంత్రి అశ్విన్ వైష్ణవ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన వోలం శీను.



తొవ్వ,కేసముద్రం ,ఆగస్టు 06: ఢిల్లీలోని బుధవారం భారతీయ జనతా పార్టీ నాయకులు ఓలం శీను రైల్ బావన్లో మంత్రి అశ్విన్ వైష్ణవ్ ని కేసముద్రంలో అండర్ బ్రిడ్జ్ శాంక్షన్ చేసినందుకు మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలుపుతూ మూడో లైన్ వైపు ప్లాట్ఫామ్ కోచ్ డిస్ప్లే బోర్డు గతంలో అడిగిన రైళ్లు హాల్ట్ గురుంచి తెలియచేయడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారిని పిలిచి త్వరగా నిర్ణయం తీసుకోమని తెలిపారు.ముఖ్యంగా అప్ పద్మావతి, మణుగూరు అప్, డౌన్ గురించి తప్పనిసరిగా కావాలని ఈ సందర్భంగా కోరారు.

# ముత్యాలమ్మ గుడిని సందర్శించిన మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి



**తొవ్వ,కేసముద్రం ,ఆగస్టు 06:**

కేసముద్రం మున్సిపల్ కమిషనర్ కే. ప్రసన్న రాణి కేసముద్రం స్టేషన్ లో ఈ నెల 10 న జరగబోయే ముత్యాలమ్మ తల్లి బోనాల సందర్భంగా బుధవారం ముత్యాలమ్మ గుడిని సందర్శించి కొబ్బరికాయ కొట్టి కేసముద్రం మున్సిపల్ ప్రజలు అందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు చెల్లించి అమ్మవారిని వేడుకున్నట్లు ఈ సందర్భంగా మున్సిపాలిటీ సిబ్బంది కి గుడి చుట్టు శుభ్రంగా ఉంచాలని 10 న ఆదివారం పోతురాజు వేషాలతో శివశక్తులతో కళాకారులతో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ముత్యాలమ్మ కమిటీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్,ముత్యాల శివకుమార్,మాజీ వార్డ్ మెంబర్ బాలునాయక్, బాదావత్ సుమన్ మున్సిపల్ వార్డ్ ఆఫిసర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు డైరీల పంపిణీ

**తొవ్వ,కేసముద్రం ,ఆగస్టు 06:**

తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం (టీఎస్జీఓ) అనుబంధం అద్వర్యం లో వేం ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా బుధవారం కల్వల గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాల,మండల పరిషత్ పాఠశాల లోని విద్యార్థులకు కేసముద్రం మండల మార్కెట్ కమిటి చైర్మన్ గంట సంజీవ రెడ్డి,మరియు రవాణా డైరెక్టర్ రావుల మురళి చేతుల మీద గా డైరి లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జెఎసి కార్యదర్శి కందిపాటి నాగరాజు,బొడ్డు మల్లేష్, అరెపు నవీన్ మరియు టీచర్స్,గ్రామ పెద్దలు గండి శ్రీను,బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



**.కప్పల రవికుమార్ గౌడ్**

**యాదాద్రి జిల్లా:రామన్నపేట : తొవ్వ ప్రతినిధి: ఆగస్టు 6**

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ఆగస్టు 18 న భువనగిరి ఖిల్లా మీద ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కలెక్టర్ హనుమంతరావుకి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి) బుధవారం వినతి పత్రం అందజేశారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించిన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్, నాయకులు రాజు, సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146